# హైందవ, క్రైస్తవ భావనలలో ఆత్మ(అహం)

ఒక వ్యక్తి తన 'అహం'ను విడిచిపెట్టుటయను భావన క్రీస్తు బోధలలోను, హిందూ లేఖనములలోనూ కూడనున్నది. కాని యీ రెండు భావనలలోను వ్యత్యాసములున్నవి. ఈ వ్యత్యాసములను విశదీకరించుటయును, ఒకే పదము యీ రెండు భావనలలోను వేర్వేరు అర్థములనిచ్చునని చూపుటయు ఈ వ్యాసముద్దేశ్యము.

అహం(ఆత్మ) సృష్ట్యంతటిలోను ఐక్యమైయున్నదని హిందుత్వ భావన. ఈ అహం(ఆత్మ) తన నైజమునెరుగును. తనే బ్రహ్మనవీ, తనే సర్వమునైయున్నాననవీ ఎరుగును. ప్రతి వ్యక్తి కీ తను మహోత్కృష్టమైనయాత్మలో(బ్రహ్మలో) భాగమేనవీ, దానినుంచి తనొక భిన్నమైన జీవి కాదనే జ్ఞానోదయముగావించుటయే హిందుత్వపు ఉద్దేశము. 'అహం బ్రహ్మస్మి' (ఆత్మ బ్రహ్మయే)యను నార్యోక్తి యాయుద్దేశమే. యోగాభ్యాసము వలననూ, ఆధ్యాత్మిక సాధకముల వలననూ, ప్రతి వ్యక్తి తనే బ్రహ్మనని స్వానుభవమున తెలిసికొనుటయే ఆ వ్యక్తి గమ్యము.(1) ఈ పూర్వోత్తర సందర్భమున ప్రతి వ్యక్తియూ తనను గురించి మాట్లాడకుండుటయు, తలంచ కుండుటయు, తన స్వంతయాశలమేరకూ, అవసరములమేరకూ పనులు చేయకుండు టయునే తనను మైమరచుటయను జ్ఞానార్జన. తన స్వంతయాశలనుండియూ, అవుసరములనుండియూ విడుదలనొంది, సర్వత్ర వ్యాపించిన ఆత్మతోనైక్యమగుటయే హిందుత్వ గమ్యము.

యేసు క్రీస్తు బోధలోని 'తనను మైమరచుట' యనునది చాల భిన్నమైనది. ఈవ్యక్తిగతాత్మ యదార్థమును, నిజముగా సృజింపబడినదియునవి యేసు నొక్కి వక్కాణించుచున్నాడు. ఈ వ్యక్తిగతాత్మ సృజింపబడినదియు, స్వకీయమైనయునికి కలదియునై, ఎన్నటికి నశింపదు, మరొకయాత్మలో లీనమవదు. ప్రతి వ్యక్తియు నొక ప్రత్యేకమైన యాత్మగా దేవునితో సంబంధముగల స్థితిలో(పరలోకములో) గాని, దేవునినుండి వేరుచేయబడిన స్థితిలో(నరకములో)గాని శాశ్వతకాలము జీవించునని యేసు బోధించుచున్నాడు.(2) మానవుని సమస్య, పాపమనగా దేవుని మీద తిరుగబడుటయేనవీ జ్ఞానమునపార్థము చేసికొనుట కాదని యేసు బోధ. మానవుని నుండి ప్రత్యేకమైన వాడు దేవుడు. దేవుడు సర్వోత్కృష్టమైనట్టియాద్యంతరహితుడు.

అట్టి దేవునిని గుర్తించకయు, గౌరవించకయునుండు రీతిని మానవుడు జీవింప నెంచు కొనుటయే పాపము. ఈ తిరుగుబాటునుబట్టి మానవుడు నరకాగ్నిలో పడవేయబడు ననుపాయమును గురించి యేసు గట్టిగా చెప్పెను.(3) దైవమార్గములకు వ్యతిరేకమైన పద్ధతులనూ, తన వ్యక్తి గత కోర్కెలనూ, తన స్వతంత్రములనూ విడిచిపెట్టుటయే నిస్వార్థపరత్వమని యేసుబోధించెను. దేవుడు సృజించిన ఆదిమానవులైన ఆదాము, హవ్వలు దేవునిపై తిరుగుబాటు చేసి, పతనమొందినప్పటినుండి మానవుడు పాపములోనూ దేవునినుండి వేరుచేయబడిన స్థితిలోను ఉన్నాడని యేసు బోధ. ప్రతి మానవుని నైజములోను యీ పాపమొకయంతర్భాగము. స్వార్థపరత్వమున జీవించుట పాపమని యేసు బోధ.(4) "ఎవడైనను నన్ను వెంబడించగోరినయెడల, తన్ను తానుపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువనెత్తికొని నన్ను వెంబడించవలెను" అని లూకా సువార్త 9 : 23 లో యేసు చెప్పెను. మానవ నైజములోని పాపభూరితమైన కోర్కెలను విడిచిపెట్టవలెననియు, దేవుని కొరకును ఇతరులకొరకును జీవించుటకొరకై ఎంచుకొనవలెననియు నీ వాక్యము బోధించుచున్నది. పాపభూరితమైనవియు నాశన కరమైనవియునైన వ్యక్తి గత కోర్కెలను విడనాడి, వాటి స్థానే దేవునినీ, నీ పొరుగువారి మంచినీ కోరవలెనన్నదే యేసు సందేశములోని నీతి.

నిస్వార్థమును గూర్చిన యేసు బోధ జ్ఞానోపదేశము మాత్రమే కాదు. ఆ బోధ మహోత్కృష్టమైనయాత్మను విశదీకరించుటగాని యనుభవమునకు తెచ్చుటగాని కాదు. యేసు బోధ ఒక వ్యక్తి తన స్వంత కోర్కెలను కాదని, వాటికి బదులుగా దేవుడేది మంచిదనెనో దాని నెంచుకొని జీవించవలెననుటయే.

పైన చెప్పిన భేదములను తేటపరచుటకీ దిగువ పట్టిక సాయపడును.

| | యేసు బోధ | హిందుత్వ బోధ |
|---|---|---|
| నిస్వార్థము యొక్క స్వభావము. | వ్యక్తుల వాస్తవ నిస్వార్థ జీవితము. | మనమందరము నా యాత్మ(బ్రహ్మ)యేనను యనుభవము. |

| | | |
|---|---|---|
| వ్యక్తిగత కోర్కెలేల చెడ్డవి? | వ్యక్తిగత కోర్కెలు పాపభూరితమైనవియును, దేవుని మార్గములకు వ్యతిరేకములు నగుటచే చెడ్డవి. | వ్యక్తిగత కోర్కెలు సర్వత్ర వ్యాపించినయాత్మ(బ్రహ్మ) యొక్క కోర్కెలు కావుగనుక చెడ్డవి. |
| పరిష్కారమేమి? | పశ్చాత్తపపడుట, స్వార్థపరమైన కోర్కెలను కాదని దేవుని మార్గములలో నడచుట. | నేనే బ్రహ్మయను జ్ఞానోదయమునొంది, దానినను భవించుట. |
| నిస్వార్థత - వ్యక్తి పాత్ర | తనను తాను పేక్షించుకొని దేవుని కొరకు జీవించుట. | తనయంతరంగములో చూచుకొని యాత్మ(బ్రహ్మ)ను కనుగొనుట. |

వాస్తవమునకు హిందుత్వములో నిస్వార్థతయనగా నొక వ్యక్తి తనయాత్మయాగొప్ప యాత్మ(బ్రహ్మ)లోనిదేనని రూఢిగా బలపరచుకొనుటయే. మానవునియాత్మ భ్రష్టమై పోయి, ఆ పాపభూరితమైన భ్రష్టాత్మ చెప్పుచేతలలో జీవించుచున్నదనియు, నిస్వార్థత యనగా స్వార్థపర జీవితమునుండి మరలి జీవించుటయేనని యేసు బోధించెను. ఈ సాపేక్షములో చాల తేడాయున్నది. హిందుత్వము తనయంతరంగములోనికి చూచుకొని యాత్మను కనుగొనుట ద్వారా నిస్వార్థతను వెదకుచున్నది.(6) తననుతాను పేక్షించుకొనుట ద్వారానే నిస్వార్థతనొందవలెనన్నది క్రీస్తు బోధ. మత్తయి సువార్త 16 : 24లో నీలాగు వ్రాయబడియున్నది: " అప్పుడు యేసు తన శిష్యులను చూచి - ఎవడైనను నన్ను వెంబడింపగోరినయెడల తన్నుతాను పేక్షించుకొని, తనసిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను."

- పాల్ రీడ్

(1) (బృహదరణ్యకోపనిషద్ 1.4,10 ఈ వ్యాసములో వాడినయనేక యుదాహరణలలో నొకటి.

(2) యోహాను సువార్త 5 : 25-29;మత్తయి సువార్త 25 : 34, 41, 46.

(3) మత్తయి సువార్త 18 : 8 " కాగా నీ చెయ్యి యైనను నీ పాదమైనను నిన్ను

అభ్యంతరపరచినయెడల, దానిని నరికి నీయొద్దనుండి పారవేయుము; రెండు చేతులును రెండు పాదములును కలిగి నిత్యాగ్నిలో పడవేయబడుటకంటె కుంటి వాడవుగనో అంగహీనుడవుగనో జీవములో ప్రవేశించుట నీకు మేలు."

(4) మత్తయి సువార్త 23 : 25 "అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు గిన్నెయు పళ్ళెమును వెలుపట శుద్ధిచేయుదురుగాని అవి లోపల దోపుతోను అజితేంద్రియత్వముతోను నిండియున్నవి."

(5) గలతీ. 5 :17 "శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగాన పేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగానున్నవి గనుక మీరేమి చేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు."

(6) కఠోపనిషద్ 4.1.